**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 01 సెప్టెంబర్, 2022.**

# చింతూరు మండలంలో బాలిక కారం సంధ్య మృతిచెందడం విచారకరం.
# పోలవరం విలీన మండలాల్లో తక్షణం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి.
# ప్రభుత్వ నిర్లక్ష్యమే గిరిజనుల ప్రాణాలను గాలిలో కలిపేస్తుంది.

**: సిపిఐ(ఎం)**

పోలవరం ముంపు మండలాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. చిన్నారి కారం సంధ్య (10) విషజ్వరంతో ఆకస్మాత్తుగా మరణించడం తీవ్ర విచారకరమని సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ పేర్కొంది. 2 నెలలుగా వరదలతో అతలాకుతలం అవుతున్న నిర్వాసితులకు సరైన వైద్య సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో విషజ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని సిపిఎం ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

జూలై 27న వరద భాదితుల పరామర్శకు ముఖ్యమంత్రి వెళ్ళిన సందర్భంలో చింతూరు మండలం కుమసరు గ్రామానికి చెందిన బాలిక కారం సంధ్యను తన దగ్గరికి తీసుకుని ముఖ్యమంత్రి మాట్లాడిన ఫోటో చాలా వైరల్ కావడం రాష్ట్రం అంతా గమనించింది.

మృతి చెందిన బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. తక్షణం ముంపు మండలాలు, గ్రామాలకు వైద్య బృందాలను పంపాలని, జ్వర నిర్ధారణ, పరీక్షలు చేయాలని ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. చింతూరు ఏరియా అసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన డాక్టర్స్, వైద్య సిబ్బందిని, వైద్య పరికరాలను ఏర్పాటు చేయాలని, విలీన మండలాల్లో అన్ని పి. హెచ్. సి. లకు డాక్టర్స్‌ను నియమించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి